క్లుప్తంగా

ఇందిరమ్మ ఇళ్ల పనుల్లో వేగం పెంచండి



సమీక్ష నిర్వహిస్తున్న ప్రభుత్వ విప్ ఐలయ్య, చిత్రంలో కలెక్టర్ హనుమంతరావు

సాక్షి,యాదాద్రి : ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనుల్లో వేగం పెంచి త్వరితగతిన పూర్తి చేయాలని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ హనుమంతరావుతో కలిసి కలెక్టరేట్‌లో ఎంపీడీఓలు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీఓలు, హౌసింగ్ సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేశారు. ఇళ్ల నిర్మాణాల పురోగతిపై సమీక్షించారు. ఇల్లు లేని ప్రతి నిరుపేదకు నీడ కల్పించాలన్న సంకల్పంతో ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రవేశపెట్టిందన్నారు. లబ్ధిదారులంతా ఇళ్ల పనులు ప్రారంభించేలా వారికి సహకరించాలని సూచించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు, జెడ్పీ సీఈఓ శోభారాణి, ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ చైతన్యమహేందర్‌రెడ్డి, డీఆర్‌డీఓ నాగిరెడ్డి, హౌసింగ్ పీడీ విజయసింగ్, ఏఈ శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

ఐటీఐ కోర్సులతో ఉజ్వల భవిష్యత్

ఐటీఐలలో అడ్మిషన్లు పెంచేందుకు కృషి చేయాలని కలెక్టర్ హనుమంతరావు అధికారులకు సూచించారు. కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు, డీఆర్‌డీఓ నాగిరెడ్డి తదితర అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఐటీఐ పూర్తిచేసిన విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్ ఉంటుందన్న విషయాన్ని విద్యార్థులకు తెలియజేయటానికి అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. స్వయం సహాయక సంఘాల సభ్యుల పిల్లలు టెన్త్ పూర్తి చేసి ఖాళీగా ఉంటే వారికి ఐటీఐ కోర్సులపై అవగాహన కల్పించి అడ్మిషన్ ఇప్పించాలి కోరారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మహిళా సంఘాల నుంచి రూ.14 కోట్ల రుణాలు మంజూరు చేయడం అభినందనీయమన్నారు.

మెరుగైన వైద్యం అందించాలి

ఆలేరురూరల్ : ప్రభుత్వ ఆస్పత్రులకు వచ్చే రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించాలని కలెక్టర్ హనుమంతరావు అన్నారు. సోమవారం ఆలేరు మండలం బహద్దూర్‌పేటలో గల హెల్త్ వెల్నేస్ సెంటర్‌ను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అటెండెన్స్ రిజిస్టర్‌ను పరిశీలించారు. వెల్నెస్ సెంటర్‌లో రోజు ఎంత మంది సిబ్బంది విధులకు హాజరవుతున్నారని అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ ఆస్పత్రిలో ప్రసవాలు జరిగేలా వైద్యులు, సిబ్బంది చొరవ తీసుకోవాలన్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా గ్రామాల్లో మెడికల్ క్యాంపులు నిర్వహించాలని ఆదేశించారు. ఆయన వెంట పలువురు వైద్య సిబ్బంది, తదితరులు ఉన్నారు.

ఇందిరమ్మ ఇళ్లు త్వరగా పూర్తిచేయాలి

యాదగిరిగుట్ట రూరల్: ఇందిరమ్మ ఇళ్లు త్వరగా పూర్తిచేయాలని కలెక్టర్ హనుమంతరావు అన్నారు. మండలంలోని బాహుపేట గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను పరిశీలించారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల నుంచి ఎవరైనా డబ్బులు వసూలు చేస్తే ఉపేక్షించేది లేదన్నారు. వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఆయనవెంట ఎంపీడీఓ నవీన్ కుమార్, మాజీ ఎంపీపీ చీర శ్రీశైలం, కార్యదర్శి రమేష్ ఉన్నారు.

యూరియా అందించాలి

ఆలేరురూరల్ : రైతులకు సరిపడా యూరియా అందించాలని అఖిల భారత రైతు కూలీ సంఘం(ఏఐకేఎంఎస్) జిల్లా అధ్యక్షుడు కల్లెపు అడివయ్య, ప్రధానకార్యదర్శి బేజాడీ కుమార్ అన్నారు. యూరియా అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేస్తూ ఏఐకేఎంఎస్ ఆధ్వర్యంలో సోమవారం ఆలేరులో తహసీల్దార్ కార్యాలయం ఎదుట దర్నా నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ ఆంజనేయులుకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆర్.జనార్దన్, సోమయ్య, చిరబోయిన రాజయ్య, రాఘవరెడ్డి, బర్మ బాబు, ఇక్కిరి సహదేవ్, సుదర్శన్, కొముర‌య్య, బాలమలేష్, స్వామి, మురళి, సత్యనారాయణ, మార్కెండేయ పాల్గొన్నారు.

వ్యవసాయ రుణాలపై అవగాహన ఉండాలి

భువనగిరి : వ్యవసాయ రుణాలపై అవగాహన ఉండాలని కెనరా బ్యాంకు చీఫ్ జనరల్ మేనేజర్ అనురాధ అన్నారు. మండలంలోని కూనూరు గ్రామంలో లీడ్ బ్యాంకు ఆధ్వర్యంలో జనన సురక్ష బీమా పథకాలు, స్వయం సహాయక సంఘాలు, వ్యవసాయ రుణాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం బీమా పథకాల నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో కెనరా బ్యాంకు హన్మకొండ రీజినల్ మేనేజర్ శాంతికుమార్, లీడ్ బ్యాంక్ జిల్లా మేనేజర్ శివరామకృష్ణ, అడిషనల్ డీఆర్‌డీవో జంగారెడ్డి, డీపీఎం ప్రభాకర్, రవీందర్, జిల్లా కో ఆర్డినేటర్ శ్రీనివాస్, ఏపీఎం మల్లేశం పాల్గొన్నారు.

పెండింగ్ పాల బిల్లులు చెల్లించాలి

మోటకొండూర్: మండలంలోని కాటేపల్లి మదర్ డెయిరీ పాల కేంద్రంలో పాల ఉత్పత్తిదారులకు పెండింగ్‌లో ఉన్న బిల్లులు వెంటనే చెల్లించాలని మదర్ డెయిరీ చైర్మన్ సుదగాని విజయశ్రీనివాస్‌గౌడ్‌లు డిమాండ్ చేశారు. సోమవారం భువనగిరి మదర్ డెయిరీ కార్యాలయం ఎదుట పాల ఉత్పత్తిదారులు నిరసన తెలిపారు. కార్యక్రమంలో మాజీ గ్రామసర్పంచ్ మంత్రి రాజు, రాములు, ఏనుగు నాగిరెడ్డి, కొమురయ్య, ఎల్లయ్య, అనంతుల సతీష్ రెడ్డి, రమేష్ ఉన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారంలో విఫలం

- బీజేపీ జిల్లా అధ్యక్షుడు అశోక్ గౌడ్



యాదగిరిగుట్ట : తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న బీజేపీ నాయకులు

యాదగిరిగుట్ట: ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలమైందని బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఉట్కూరి అశోక్‌గౌడ్, జిల్లా ఉపాధ్యక్షుడు పన్నాల చంద్రశేఖర్‌రెడ్డిలు డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సోమవారం తహసీల్దార్ గణేష్ నాయక్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో పాలక వర్గాలు లేక గ్రామాల అభివృద్ధి కుంటుపడిందన్నారు. స్థానిక ఎన్నికలు నిర్వహించకుండా రాష్ట్ర ప్రభుత్వం కాలయాపన చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షురాలు గుంటిపల్లి మహేశ్వరి సత్యనారాయణ, కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుంటిపల్లి సత్యనారాయణ, కిషన్ నాయక్, కళ్లెం శ్రీనివాస్‌గౌడ్, గంధమల్ల మహేష్‌గౌడ్, గోపగాని ప్రసాద్, దేవరకొండ నారాయణ, రమేష్, సత్యనారాయణ పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

భువనగిరి : మండలంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ బీజేపీ మండల కమిటీ ఆధ్వర్యంలో సోమవారం తహసీల్దార్ అంజిరెడ్డికి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ అధ్యక్షుడు సురేష్‌రెడ్డి, పట్నం శ్రీనివాస్, సురేష్‌గౌడ్,వినోద్ కుమార్,వెంకటేశం, అంజనేయులు, మణికంఠ పాల్గొన్నారు.

మోత్కూరు : ప్రజా సమస్యలు పరిష్కరించాలని కోరుతూ బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో సోమవారం తహసీల్దార్ జ్యోతికి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు గూడె మధుసూదన్ యాదవ్, జిల్లా కోశాధికారి గుజ్జ సోమనర్సయ్య, గౌరు శ్రీనివాస్, పోచం సోమయ్య, అండెం సుధాకర్‌రెడ్డి, తిరుమల్‌రెడ్డి, సతీష్, దశరథ, కడమంచి సైదులు పాల్గొన్నారు.

గుండాల : గ్రామాల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బీజేపీ ఆధ్వర్యంలో సోమవారం తహసీల్దార్ ఎస్.హరికృష్ణకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పడాల శ్రీనివాస్, జిల్లా కోశాధికారి గుజ్జ సోమనర్సయ్య, మండల అధ్యక్షుడు విజయ్‌రెడ్డి, నాగయ్య, నాగిరెడ్డి, వివాకర్‌రెడ్డి, సురేష్, నాగయ్య, సాయితేజ, శేఖర్ పాల్గొన్నారు.

తుర్కపల్లి : ప్రజా సమస్యల పరిష్కరించాలని కోరుతూ బీజేపీ మండల అధ్యక్షుడు మేకల శ్రీనివాస్ ఆధ్వర్యంలో సోమవారం తహసీల్దార్ దేశ్యా నాయక్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకుడు వట్టిపల్లి శ్రీనివాస్, ఆకుల సైదులు, చాంద్‌పాషా, బొల్లు నరసింహ యాదవ్, జక్కల వెంకటేశం, మల్లేశం, ఆంజనేయులు, భిక్షపతి, భాస్కర్, వేణు, శ్రీకాంత్, సురేష్, యాదగిరి, భరత్ పాల్గొన్నారు.

వలిగొండ : స్థానికంగా నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బీజేపీ మండల కమిటీ ఆధ్వర్యంలో సోమవారం తహశీల్దార్ దశరథకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు గూడూరు నరోత్తం రెడ్డి, ఏలే చంద్రశేఖర్, బోళ్ల సుదర్శన్, లింగ స్వామి, వెంకటేశం, తానీషా, కృష్ణ, రాములు, లక్ష్మి, మైసోల్ల రామనర్సు, శ్రీనివాస్, బోడిగా ఆనంద్ పాల్గొన్నారు.

రామన్నపేట: మండలంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ బీజేపీ మండలశాఖ ఆధ్వర్యంలో సోమవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయ అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ నకిరేకంటి మొగులయ, మండల అధ్యక్షుడు బండ మధుకర్‌రెడ్డి, వనం అంజయ్య, తాటిపాముల శివకృష్ణ, శివరంజన్, బట్టె రమేష్, గజ్జల రాము, జంగిలి సత్యనారాయణ, శివకుమార్, నరేష్, లింగస్వామి, సంజీవ, మధు, సైదులు, యాదయ్య, ఐలయ్య పాల్గొన్నారు.

మట్టి గణపతి విగ్రహాలను పూజిద్దాం

- కలెక్టర్ హనుమంతరావు



భువనగిరిటౌన్: మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేస్తున్న కలెక్టర్, అదనపు కలెకర్లు

భువనగిరిటౌన్ : పర్యావరణ హితంకోసం ప్రతి ఒక్కరూ మట్టి వినాయకులనే పూజించాలని కలెక్టర్ హనుమంతరావు పిలుపునిచ్చారు.బీసీ సంక్షేమ శాఖ అధ్వర్యంలో 2 వేల మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ కార్యక్రమాన్ని సోమవారం కలెక్టర్ ప్రారంభించారు. మట్టి వినాయకులను ప్రతిష్ఠించి పర్యావరణ, జల కాలుష్య నివారణకు సహకరించాలని కోరారు. రసాయనాలతో తయారు చేసిన విగ్రహాల ద్వారా పర్యావరణానికి హాని జరుగుతుందన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు వీరారెడ్డి, భాస్కర్‌రావు, డీఆర్‌ఓ జయమ్మ, బీసీ సంక్షేమ అధికారి పరాంకుశం సాహితీ, కలెక్టరేట్ ఏఓ జగన్ మోహన్‌ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఆలేరు : మట్టి గణపతి విగ్రహాలను పూజించాలని ధార్మిక పరిషత్ తెలంగాణ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ వంగపల్లి ఆంజనేయస్వామి అన్నారు. సోమవారం ఆలేరు పట్టణంలోని శివాలయం వీధిలో ఆయన మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఐవీఎఫ్ జిల్లా అధ్యక్షుడు సంతోష్, ఆర్య వైశ్య సంఘం ఆలేరు పట్టణ ఉపాధ్యక్షుడు బెల్దె కాశీవిశ్వనాథ్, ప్రధాన కార్యదర్శి సముద్రాల రవిగుప్త, ఎర్రం భాస్కర్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణాన్ని కాపాడుకోవాలి

చౌటుప్పల్ : పర్యావరణాన్ని కాపాడుకోవాలని మున్సిపల్ మాజీ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు అన్నారు. భారత్ సేవా సహకార ఫోరం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మట్టి విగ్రహాల పంపిణీని సోమవారం ఆయన ప్రారంభించారు. అనంతరం మట్టి విగ్రహాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీఎస్ఎస్ఎఫ్ ట్రస్ట్ సభ్యుడు బొబ్బిళ్ల మురళి, ట్రినిటీ స్కూల్ చైర్మన్ కేవీబీ.కృష్ణారావు, ప్రిన్సిపల్ డాక్టర్ ఉజ్జిని మంజుల, శ్రీనివాస్‌చారి, శ్రీలత నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

భువనగిరి: గణేష్ నవరాత్రోత్సవాల సందర్భంగా పట్టణంలో రోడ్డు క్రాసింగ్ తొలగింపు, ఎల్‌టీ, 11కేవీ లైన్స్‌ను టవర్స్ పైకి మార్చనున్నందున మంగళవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ శాఖ పట్టణ ఏఈ సాయికృష్ణ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు సాయి కన్వెన్షన్, హౌసింగ్ బోర్డు కాలనీ, వైఎస్సార్ గార్డెన్, మెయిన్ రోడ్డుకు ఇరుపక్కల(హైదరాబాద్ చౌరస్తా వరకు), జలీల్‌పూరలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనున్నట్లు తెలిపారు. ఆయా ప్రాంతాల్లో ఏర్పడే విద్యుత్ సరఫరాలో అంతరాయానికి సహకరించాలని కోరారు.

మహిళలు ఆర్థికంగా ఎదగాలి : ప్రభుత్వ విప్



ఆలేరు : స్ట్రీట్ ఫుడ్ ఫెస్టివల్‌లో జంతికలు కొనుగోలు చేస్తున్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

ఆలేరు : మహిళలు ఆర్థికంగా ఎదగాలని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. సోమవారం ఆలేరు పట్టణంలో వంద రోజుల ప్రణాళికలో భాగంగా మహిళా పొదుపు సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్ట్రీట్ ఫుడ్ ఫెస్టివల్‌ను మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్‌తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను ఆయన పరిశీలించారు. మహిళలతో మాట్లాడి వంటల గురించి తెలుసుకున్నారు. సుమారు పది వేల రూపాయలతో పలు జంతికలు,మురుకులు పిండి వంటలతోపాటు చికెన్ పచ్చడిని ఎమ్మెల్యే కొనుగోలు చేశారు. బ్యాంకర్లతో మాట్లాడి అవసరమైన రుణ సాయం అందేలా చూస్తానని హామీ ఇచ్చారు. ఆయన వెంట మున్సిపల్ మేనేజర్ జగన్‌మోహన్, సిబ్బంది,కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

జీవ వైవిధ్యాన్ని కాపాడాలి

యాదగిరిగుట్ట రూరల్ : జీవ వైవిధ్యాన్ని ప్రతి ఒక్కరూ కాపాడాలని ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య అన్నారు. యాదగిరిగుట్ట మండలం వంగపల్లి గ్రామంలో ఆజీవ మహిళ రైతు ఉత్పత్తి దారుల 8వ సర్వసభ్య సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు సేంద్రియ వ్యవసాయంపై దృష్టి సారించాలన్నారు. పాత పంటలను పునరుద్ధరించాలన్నారు. అనంతరం బయోడైవర్సిటీ ప్రదర్శనను తిలకించారు. అనంతరం ఏడీఏ శాంతి నిర్మల మాట్లాడుతూ నానో యూరియా ఎరువులను వాడాలని తెలిపారు. కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ ఐనాల చైతన్య రెడ్డి, నాబార్డు డీడీఎమ్ రవీందర్, పీస్ సంస్థ డైరెక్టర్ నిమ్మయ్య, మండల వ్యవసాయాధికారిణి సుధారాణి, ఏఈవో శ్రీనివాస్, అజీవ సంస్థ చైర్‌పర్సన్ ఎల్లాబాయి. సెక్రటరీ స్వరూప, సీఈవో మహేష్ పాల్గొన్నారు.

రేషన్ డీలర్ల కమీషన్ విడుదల చేయాలి



భువనగిరి : ఆర్డీఓ కార్యాలయం ఎదుట నిరసన తెలుపుతున్న రేషన్ డీలర్లు



మోత్కూరు : వినతిపత్రం అందజేస్తున్న డీలర్లు

భువనగిరి : రేషన్ డీలర్లకు రావాల్సిన ఐదు నెలల కమీషన్ వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ రేషన్ డీలర్ల సంక్షేమ జిల్లా సంఘం ఆధ్వర్యంలో సోమవారం ఆర్డీవో కార్యాలయం ఎదుట నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు రేషన్‌డీలర్లకు నెలకు రూ. 5వేలు గౌరవ వేతనం, క్వింటా బియ్యానికి రూ. 300ల చొప్పున కమీషన్ అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు ఎలగల రాజయ్య, గౌరవ అధ్యక్షులు యాదగిరి, ఉమా దర్శన్‌రెడ్డి, గంగదేవ్‌మహేష్, రమేష్ అశోక్, రోశయ్య, శ్రీనివాస్, నారాయణరెడ్డి, మంజుల పాల్గొన్నారు.

తహసీల్దార్ కార్యాలయం ఎదుట..

రేషన్ డీలర్ల కమీషన్ వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ రేషన్ డీలర్ల సంఘం ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఉమా దర్శన్‌రెడ్డి, మహేష్, చింతల మల్లేశం, శ్రీనివాస్, రమేష్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

రేషన్ డీలర్ల సమస్యలు పరిష్కరించాలి

యాదగిరిగుట్ట రూరల్ : రేషన్ డీలర్ల సమస్యలు పరిష్కరించాలని రేషన్ డీలర్ల సంఘం మండల అధ్యక్షుడు మొగిలిపాక రమేష్ అన్నారు. రేషన్ డీలర్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సోమవారం తహసీల్దార్ గణేష్ నాయక్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో రేషన్ డీలర్లు బొల్లేపల్లి కృష్ణా రెడ్డి, నమిలె కవిత, సామల ప్రభాకర్, బోగ శ్రీను, నర్సుబాయి, గోవర్ధన్, సుంచు రాజు, జి.ప్రసాద్, సాయి, రాజిరెడ్డి, నగేష్, శివయ్య, శ్రీనివాస్, బాలునాయక్ పాల్గొన్నారు.

మోత్కూరు : రేషన్ డీలర్లకు రావాల్సిన ఐదు నెలల కమీషన్ విడుదల చేయాలని కోరుతూ రేషన్ డీలర్ల సంఘం ఆధ్వర్యంలో సోమవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని తహసీల్దార్ జ్యోతికి అందజేశారు. రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షుడు గార్లపాటి లక్ష్మయ్య, కార్యదర్శి గాదగాని సునీతాశ్రీనివాస్, డీలర్లు వర్రె పద్మవెంకటయ్య, పులుగం కవితా వెంకట్‌రెడ్డి, పైళ్ల యాదిరెడ్డి, బి.కిష్టయ్య, పులకరం అబ్బయ్య, లక్ష్మి, వెంకట్‌రెడ్డి, జిట్ట నర్సయ్య పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): రేషన్ డీలర్ల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ రేషన్ డీలర్ల సంఘం ఆధ్వర్యంలో సోమవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం డిప్యూటీ తహసీల్దార్ ఎండీ షఫీయొద్దీన్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్ల సంఘం మండల అధ్యక్షుడు ఏలూరి వెంకటేశ్వర్లు, డీలర్లు కటికె యాదగిరి, గట్టు ఇస్తారి, సుంకరి పరుశరాములు, జల్లి సత్యనారాయణ, రమేష్, లోడి శోభ, సూదగాని వెంకటేశ్వర్లు, సుధాకర్ పాల్గొన్నారు.

మోటకొండూర్: పెండింగ్‌లో ఉన్న రేషన్ డీలర్ల కమీషన్‌ను వెంటనే విడుదల చేయాలని రేషన్ డీలర్ల సంఘం మండల అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. రేషన్ డీలర్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సోమవారం తహసీల్దార్ నాగదివ్యకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పద్మ, ఉపేందర్, మైసయ్య, వెంకటయ్య పాల్గొన్నారు.

బీబీనగర్ : రేషన్ డీలర్లకు రావాల్సిన ఐదు నెలల కమీషన్‌ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ రేషన్ డీలర్ల సంఘం ఆధ్వర్యంలో సోమవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం తహసీల్దార్ శ్యామ్‌సుందర్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో డీలర్ల సంఘం జిల్లా సహాయక కార్యదర్శి సంజీవరావు, డీలర్లు అనురాధ, ప్రభాకర్‌చారి, ముత్యాలు, బాలమల్లేశం, రవి, బాలమణి, జ్యోతి, శారద పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం: రేషన్ డీలర్ల కమిషన్ విడుదల చేయాలని కోరుతూ రేషన్ డీలర్ల సంఘం ఆధ్వర్యంలో సోమవారం తహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో మండల అధ్యక్షుడు దూడల బుచ్చయ్య, డీలర్లు మహేశ్వర స్వామి, యాదయ్య, చిలుకూరి శ్రీనివాస్, శంకరయ్య, కొన్‌రెడ్డి లక్ష్మయ్య, లింగయ్య, సత్తయ్య, ప్రతాప్‌రెడ్డి, జగదీశ్వరి, అనసూయ, వినోద, విజయలక్ష్మి, హేమలత, అరుణ్‌కుమార్, నర్సింహ పాల్గొన్నారు.

రామన్నపేట : రేషన్ డీలర్లకు రావాల్సిన ఐదు నెలల కమీషన్‌ను వెంటనే విడుదల చేయాలని రేషన్ డీలర్ల యూనియన్ అధ్యక్షుడు సీహెచ్. కుమార్ కోరారు. సోమవారం మండల కేంద్రంలో రేషన్ డీలర్ల సంఘం ఆధ్వర్యంలో నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఉడతల శ్రీనివాస్, ఎల్.అనురాధ, ఎ.భాగ్యలక్ష్మి, ఎం.చంద్రారెడ్డి, జి.యాదయ్య, జి.శారద, కె.స్వామి, ఎస్. అరుణ, భద్రమ్మ, శ్రీలక్ష్మి పాల్గొన్నారు.

గుండాల : రేషన్ డీలర్లకు రావాల్సిన ఐదు నెలల కమిషన్‌ను విడుదల చేయాలని కోరుతూ రేషన్ డీలర్ల సంఘం ఆధ్వర్యంలో సోమవారం తహసీల్దార్ ఎస్.హరికృష్ణకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో హరికృష్ణ, అంజయ్య, స్వామి, సరస్వతి, నగేష్, పురుషోత్తం, అశోక్, ఫైమిదా బేగం, శ్రీరాములు పాల్గొన్నారు.

అడ్డగూడూరు : తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ రేషన్ డీలర్లు సోమవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. అనంతరం తహసీల్దార్ శేషగిరి రావుకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్లు గంగేశ్వర్, రమేష్ ,శ్రీను, ప్రవీన్, వెంకన్న పాల్గొన్నారు.

ఆలేరురూరల్ : రేషన్ డీలర్ల కమీషన్ వెంటనే విడుదల చేయాలని రేషన్ డీలర్ల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కందుల శంకర్ అన్నారు. ఆలేరులో రేషన్ డీలర్ల సంఘం ఆధ్వర్యంలో సోమవారం తహసీల్దార్ ఆంజనేయులకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో రేషన్ డీలర్ల సంఘం మండల అధ్యక్షుడు దూడల రోశయ్య, గ్యార ఎల్లయ్య, గుజ్జ అశోక్, నర్సింగరావు, సముద్రాల బిక్షపతి, కట్టా రామిరెడ్డి, ఎలుగల శివ, దీపకళ, రేణుక, సత్యలక్ష్మి, సుధాకర్, భాస్కర్ పాల్గొన్నారు.

బొమ్మలరామారం : రేషన్ డీలర్లకు రావాల్సిన ఐదు నెలల కమీషన్‌ను విడుదల చేయాలని రేషన్ డీలర్ల సంఘం మండల అధ్యక్షుడు ధీరావత్ దశరథ నాయక్ అన్నారు. సోమవారం తహసీల్దార్ శ్రీనివాసరావుకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో బేతాల సంధ శ్రీనివాస్, తాడెం అరుణ ఆంజనేయులు, సుర్వి గోవింద్ గౌడ్, శివ కుమార్, ప్రకాష్, స్వయం ప్రభ పాల్గొన్నారు.

వలిగొండ : రేషన్ డీలర్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ రేషన్ డీలర్ల సంఘం మండల అధ్యక్షుడు పాశం స్వామి ఆధ్వర్యంలో సోమవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ దశరథకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎండీ జహంగీర్, నూనె రఘు, అంజయ్య, అమరేందర్, గట్టు రాజు, నర్సింహా చారి, రామ హరి, గుండు నర్సింహా, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గణేష్ ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలి



భూదాన్‌పోచంపల్లి : సమావేశంలో మాట్లాడుతున్న ఎస్ఐ భాస్కర్‌రెడ్డి

భూదాన్‌పోచంపల్లి : గణేష్ మండపాల ఏర్పాటుకు తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలని ఎస్ఐ భాస్కర్‌రెడ్డి అన్నారు. సోమవారం పట్టణ కేంద్రంలోని బాలాజీ ఫంక్షన్‌హాలులో గణేశ్ ఉత్సవ కమిటీ నిర్వాహకులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గ కార్యక్రమంలో తహసీల్దార్ పి. శ్రీనివాస్‌రెడ్డి, మున్సిపల్ కమీషనర్ అంజన్‌రెడ్డి, ట్రాన్స్‌కో ఏఈ శ్రీనివాస్, ఇరిగేషన్ ఏఈ దుర్గ, హెడ్‌కానిస్టేబుల్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

మోటకొండూర్ : గణేష్ నవరాత్రి ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలని తహసీల్దార్ నాగదివ్య, ఎంపీడీఓ ఇందిర, ఎస్ఐ అశోక్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పీస్ కమిటీ సమావేశంలో వారు మాట్లాడారు. కార్యక్రమంలో ఆర్ఐ రామారావు, కాంగ్రెస్ మండల అధ్యక్షులు గంగాపురం మల్లేష్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బొట్ల యాదయ్య, శ్రీధర్‌రెడ్డి, శ్రీను ఉన్నారు.

బొమ్మలరామారం : నవరాత్రి ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలని ఎస్ఐ బుగ్గ శ్రీశైలం సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. గణేష్ మండలపాల ఏర్పాటుపై పోలీసులకు సమాచారం అందజేయాలన్నారు. డీజేలకు అనుమతి లేదన్నారు.

ఆయిల్‌పామ్ సాగుకు రైతులు మొగ్గు చూపాలి



ఆయిల్‌పామ్ గెలలను చూపిస్తున్న అధికారులు

ఆత్మకూరు(ఎం) : ఆయిల్‌పామ్ సాగుకు రైతులు మొగ్గు చూపాలని ఉద్యానశాఖ జిల్లా అధికారి మాధవి అన్నారు. మండలంలోని ఉప్పలపహాడ్‌లో రైతు ఏనుగు దయాకర్‌రెడ్డి వ్యవసాయ క్షేత్రంలో ఆయిల్ ఫామ్ గెలల కోతను సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో 6400 ఎకరాల్లో ఆయిల్ ఫామ్ సాగు చేస్తున్నారన్నారు. 1170 ఎకరాలు కోతకు వచ్చాయన్నారు. ఆమె వెంట టీజీ ఆయిల్ ఫెడ్ జిల్లా మేనేజర్ ఖాజామోహినోద్దీన్, జిల్లా కోఆర్డినేటర్ ప్రవీన్, శివ, క్లష్టర్ అధికారి స్రవంతి, ఏఓ పూజ తదితరులు పాల్గొన్నారు.

నీరా కేఫ్ సెంటర్ పరిశీలన

భువనగిరి: మండలంలోని నందనం గ్రామ పరిధిలో గల నీరా కేఫ్ సెంటర్‌ను సోమవారం బీజేపీ నాయకులు పరిశీలించారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు అశోక్, శ్రీనివాస్, యాదిరెడ్డి, అచ్చయ్య, మహేందర్, శ్రీనివాస్,శ్యాంసుందర్‌రెడ్డి,సురేష్‌రెడ్డి,బలరాం,చంద్రశేఖర్‌రెడ్డి, లక్ష్మీనారాయణగౌడ్ పాల్గొన్నారు.


రెండు కంప్యూటర్లు బహూకరణ

మోత్కూరు : మోత్కూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలకు సోమవారం కళాశాల పూర్వ విద్యార్థులు రెండు కంప్యూటర్లను ప్రిన్సిపాల్ ప్రభా జస్టిస్‌కు అందజేశారు. పూర్వ విద్యార్థులు తాండూరు డీఎస్పీ కొత్త బాలకృష్ణారెడ్డి ఒక కంప్యూటర్, లెంకలపల్లి వెంకటేష్, మురళీలు మరో కంప్యూటర్‌ను అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ కదారు నర్సింహా రెడ్డి, లింగస్వామి చిప్పలపల్లి అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రమాణ స్వీకారోత్సవం

భువనగిరిటౌన్ : పట్టణ కేంద్రంలో సోమవారం ఎంజేఎఫ్ జిల్లా నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవాన్ని నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడిగా ఎండీ సుజా ఉద్దీన్, ప్రధాన కార్యదర్శిగా ఎండీ ఇస్తియక్, కోశాధికారి బైరపాక సిరీల్ , కార్యవర్గ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా మైనారిటీ జర్నలిస్ట్ ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షుడు సయ్యద్ యూసుఫ్ బాబు మాట్లాడుతూ జర్నలిస్టులు సమాజ స్నేహితులన్నారు. వాస్తవాలను నిర్భయంగా రాసి ప్రజల గుండెల్లో నిలిచి పోవాలన్నారు. కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాది ఎం.ఏ.రహీం అఖిల్ పాషా, ఇబ్రహీం బియబాని, షేక్ హమీద్ పాష, చినబత్తిని మత్యాస్, అలీ షరీఫ్, ఖుర్షీద్, ఎండీ అంజాద్ ఆర్గనైజింగ్ సెక్రటరీగా షానూరు బాబా, సహాయ కార్యదర్శులుగా రెహమాన్,షేక్ రషీద్, తకి ఉద్దీన్, బురహన్ సైమన్ ఉస్మాన్, పాషా, ఫెరోజ్, ఖదీర్, జాకీర్ వెంకటయ్య, ఆంధ్రయ, ఇంతియాజ్,ఆఫ్జల్ పాల్గొన్నారు.

ఆశాలకు రూ.18వేల వేతనం ఇవ్వాలని ధర్నా



కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న ఆశావర్కర్లు

భువనగిరిటౌన్ : ఆశాలకు రూ.18వేల వేతన ఇవ్వాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం డిమాండ్ చేశారు. సోమవారం ఆశా వర్కర్స్ యూనియన్, సీఐటీయూ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు ముక్కర్ల వెంకటమ్మ, కసగోని లలిత , జిల్లా ఉపాధ్యక్షురాలు రంగ సంతోష, కోశాధికారి పుష్ప, నాయకురాలు సీస కవిత, అర్చన్ ఇబిభి జమున,నర్సమ్మ, మల్లేశ్వరి, అరుణ,సుజాత,పావని, సౌభాగ్య,శోభ,కలమ్మ, హేమలత, బాలమణి, అరుణ , రమ , ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

తహసీల్దార్‌కు వినతి

సంస్థాన్ నారాయణపురం: ఎలాంటి అనుమతులు లేకుండా గ్రామ కంఠం భూమిలో నిర్మించిన చర్చి కూల్చివేయాలని కోరుతూ వీహెచ్‌పీ ఆధ్వర్యంలో సోమవారం తహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో వీహెచ్‌పీ నాయకులు రాసమళ్ల ముత్యాలు, భాలకృష్ణ, నర్సింగ్, కిశోర్, జగత్, సాయి, శివ, వంశీ, నవీన్, మహేష్, కిరణ్, అజయ్ పాల్గొన్నారు.

మత్తు పదార్థాలకు బానిస కావొద్దు

అడ్డగూడూరు : మత్తు పదార్థాలకు యువత బానిస కావొద్దని ఎస్ఐ వెంకట్ రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని మంగమ్మగూడెంలో సాంఘిక సంక్షేమ పాఠశాలలో మత్తు పదార్థాల నిరోదంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.

షూ అందజేత

రామన్నపేట: మండలంలోని ఉత్తటూరు గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు సోమవారం గ్రామానికి చెందిన పాఠశాల పూర్వ విద్యార్థి ప్రవీన్ షూ అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్‌రెడ్డి, ఏపీసీ చైర్మెన్ మేడి సరోజ, రాజు, స్వామి, భానుప్రసాద్, పట్టెడి రవీందర్, మేడి పరమేష్, అనిల్, రాజేష్ పాల్గొన్నారు.

ఆత్మీయ భరోసా నిధులు విడుదల చేయాలి

భువనగిరిటౌన్ : ఆత్మీయ భరోసా నిధులు విడుదల చేయాలని కోరుతూ రైతు స్వరాజ్య వేదిక ఆధ్వర్యంలో సోమవారం కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో రైతు స్వరాజ్య వేదిక రాష్ట్ర కమిటీ సభ్యుడు బి కొండల్ రెడ్డి ,స్వప్న, జానకి రామ్ తదితరులు ఉన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల పరిశీలన

వలిగొండ : మండలంలోని పులిగిల్ల, సుంకిశాల గ్రామాల్లో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్లను సోమవారం ఎంపీడీఓ జలంధర్ రెడ్డి పరిశీలించారు. పులిగిల్లలోని పల్లె దవాఖానాను, అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించి రికార్డులు పరిశీలించారు.

పోక్సో చట్టంపై అవగాహన

రామన్నపేట : రామన్నపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులకు సోమవారం ఇంటర్నల్ కంప్లైంట్ కమిటీ ఆధ్వర్యంలో పోక్సో చట్టంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ రాహత్‌ఖానం, కళాశాల అధ్యాపకులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

చర్య తీసుకోవాలని వినతి

మోత్కూరు : మోత్కూరు తహసీల్దార్ కార్యాలయంలో అవినీతికి పాల్పడుతున్న అధికారులపై కఠిన చర్య తీసుకోవాలని కోరుతూ సోమవారం భువనగిరి ఆర్డీవో కృష్ణారెడ్డికి బీజేపీ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ మాజీ అధ్యక్షులు పోచం సోమయ్య, అండెం సుధాకర్‌రెడ్డి, తిరుమల్‌రెడ్డి పాల్గొన్నారు.

క్రీడల్లో రాణించాలి

మోత్కూరు : విద్యార్థులు క్రీడల్లో రాణించాలని ఎంఈఓ తీపిరెడ్డి గోపాల్‌రెడ్డి అన్నారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ మండల స్థాయి క్రీడా పోటీలను సోమవారం ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు చిరుమర్తి యాదయ్య, కొరటికంటి వెంకటరమణ, బొమ్మల మల్లేషం, జ్ఞానసుందరి పాల్గొన్నారు.

గుండాల : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్కూల్ ఫెడరేషన్ గేమ్స్‌ను సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా అండర్-14, 17 జిల్లా స్థాయి ఎంపికకు ఆటల పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ పి.దేవేందర్‌రావు, ఎంఈఓ అగ్గిరాములు, ఎస్ఐ తేజమ్‌రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు చంద్రకళ, వ్యాయామ ఉపాధ్యాయులు అట్ల నర్సిరెడ్డి, అమరేందర్, కృష్ణవేణి, మహేష్ పాల్గొన్నారు.

బీపీ మండల్ ఆశయసాధనకు కృషిచేయాలి



బీపీ మండల్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

మోత్కూరు : బీహార్ మాజీ సీఎం బిందేశ్వర్ ప్రసాద్ మండల్ (బీపీ మండల్) ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్ గౌడ్ అన్నారు. పట్టణ కేంద్రంలోని చెరువుకట్ట చౌరస్తాలో బీపీ మండల్ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు పురుగుల సమ్మయ్య, మహ్మద్ రఫీ, తీగల నర్సింహ, పల్లెర్ల కుమార్, నర్సింహ, శ్రీను పాల్గొన్నారు.

అతిథి గృహం మరమ్మతులు చేపడుతాం

భువనగిరిటౌన్ : ఇటీవల వర్షాలతో కూలిన అతిథి గృహం మరమ్మతులు చేపడుతామని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సోమవారం అతిథి గృహాన్ని ఆయన పరిశీలించారు. పునర్నిర్మాణానికి ప్రతిపాదనలు రూపొందించాలని అధికారులకు సూచించారు. ఆయన వెంట జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎండీ అవేజ్ చిస్తి, మున్సిపల్ మాజీ చైర్మన్లు పోతంశెట్టి వెంకటేశ్వర్లు, బర్రె జహంగీర్, చల్లగురుల రఘుబాబు తదితరులు పాల్గొన్నారు.